ఈనాడు హనుమకొండ

శనివారం అక్టోబరు 26, 2024 5

మంత్రి సురేఖ సైకిల్ సవారీ




రామన్నపేట, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విద్యార్థి దశ రోజులను గుర్తు చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం వరంగల్ ఓసిటీలోని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆంధ్రా బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన కొందరు విద్యార్థినులకు మంత్రి సురేఖ చేతుల మీదుగా కాంగ్రెస్ నాయకుడు మడిపెల్లి కృష్ణ గౌడ్ సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినులతో కలిసి క్యాంపు కార్యాలయం వద్ద సైకిల్ తొక్కి సందడి చేశారు. విద్యార్థినులతో స్వీయ చిత్రాలు దిగారు.

2న జిల్లాకు బీసీ కమిషన్ రాక

హనుమకొండ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాకు నవంబరు 2న బీసీ కమిషన్ రానున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని స్థానిక సంస్థల వారీగా వెనుకబాటు స్వభావం, ప్రభావం, సమకాలీన అంశాలపై అనుభవపూర్వక విచారణ కోసం కమిషన్ ఛైర్మన్, సభ్యులు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సమావేశం ఉంటుందని, ఉమ్మడి జిల్లాలోని బీసీ కులాల ప్రతినిధులు హాజరై తమ వినతులను సమర్పించి, తమ సలహాలు, అభ్యంతరాలను తెలియజేయాలని ఆమె సూచించారు.

దూది రైతుకు దుఃఖమే మిగిలింది!

ఈనాడు, వరంగల్, మహబూబాబాద్
ఎనుమాముల మార్కెట్, న్యూస్‌టుడే



రైతు ఆశాజీవి.. ఎప్పటికైనా గిట్టుబాటు ధర రాకపోతుందా అని ఆరుగాలం కష్టించి పంట పండిస్తే చివరికి కన్నీరే మిగులుతోంది. ఈసారి అకాల వర్షాలు, చీడపీడల కారణంగా.. ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. దానికితోడు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. మార్కెట్‌లో దళారులు, అధికారులు కుమ్మక్కై ధర తగ్గించి రైతును నిలువునా ముంచుతున్నారు.. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పత్తిని అధికంగా పండించే అన్నదాతల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది.

● రాష్ట్రంలోనే పెద్దదైన వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు ఉమ్మడి వరంగల్‌వ్యాప్తంగా రైతులు పత్తిని అమ్మకానికి తీసుకొస్తారు. శుక్రవారం ధర పడిపోవడంతో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన నిర్వహించారు. పోలీసులు రంగప్రవేశం చేసి రైతులు, రైతు సంఘాలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, మార్కెట్ అధికారులతో చర్చించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మార్కెట్ కార్యదర్శి రైతు సంఘాల నాయకులకు భరోసానివ్వడంతో.. ఆందోళన సద్దుమణిగింది. ఎలాంటి షరతులు లేకుండా సీసీఐ కొనుగోళ్లు చేపట్టాలని, మద్దతు ధర రూ. 11 వేలకు పెంచాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

సీసీఐ ప్రేక్షక పాత్ర..

వ్యాపారుల చేతుల్లో రైతులు నిలువునా మోసపోతున్నా.. భారత పత్తి సంస్థ ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పత్తిలో 8 నుంచి 12 తేమ శాతం రాదని తెలిసినా.. తేమశాతాన్ని పెంచేందుకు సీసీఐ నిబంధనలు ఒప్పుకోవని అధికారులు చేతులేత్తేశారు. దాంతో వ్యాపారులు రైతుల కష్టాన్ని అగ్గువకే దోచుకుంటున్నారు. మరోవైపు గ్రామాల్లోనూ దళారులు అక్రమంగా పత్తి కొనుగోళ్లు చేస్తూ.. తిరిగి మార్కెట్‌లో అదే పత్తిని ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు.


వేలం పాట నిర్వహిస్తున్న మార్కెట్ సిబ్బంది

మార్కెట్‌లో 'మద్దతు' కరవు

రూ.10 వేలకు అమ్మినా ఏమీ మిగలవు

- అడ్డాల కిషన్‌రావు, రేవల్లె, దుగ్గొండి



నాకున్న రెండెకరాల్లో పత్తి వేశాను. శుక్రవారం 8 క్వింటాళ్ల వరకు పత్తి తీసుకువస్తే క్వింటాకు రూ. 6600 చెల్లించారు. ఎకరా పత్తి తీయిస్తేనే రూ. 4 వేల వరకు ఖర్చయింది. నాలుగుసార్లు పురుగుమందులు, ఇతరత్రా ఖర్చులు కలిపి చాలా ఖర్చయింది. క్వింటా పత్తి రూ. 10 వేలకు అమ్మినా మాకు ఏమీ మిగలవు.

రవాణాకే రూ.5 వేలు చెల్లించాను

- రౌతు రాజయ్య, కుంటపల్లి, సంగెం



మూడెకరాల్లో పత్తి వేస్తే తొలి కాపులో 15 క్వింటాళ్ల వరకు వచ్చింది. మార్కెట్‌కు తేవడానికి రూ.5 వేలు ఖర్చయింది. కూలీలు రూ. 500 ఇస్తేగానీ రావడం లేదు. ఇక్కడ రూ.6500 కంటే తక్కువకే అడుగుతున్నారు. గతేడాది రూ.7 వేలకు పైగా ధర వచ్చింది.

రైతుల ఇబ్బందులపై వివరణ కోరగా
● పత్తి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ సీసీఐ కనీస తేమ 15 నుంచి 20 శాతానికి పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశామని అన్నారు.
● ఎనుమాముల మార్కెట్ కార్యదర్శి పి. నిర్మల మాట్లాడుతూ వ్యాపారులు తక్కువ ధరకు రైతుల నుంచి సరకును కొనకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

పంటను దున్నేస్తున్నారు...!

గత ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాల ప్రభావం పత్తి రైతులను వెంటాడుతోంది. భారీ వర్షాల సమయంలో పత్తి పూత, పిందె రాలిపోయి తెగుళ్ల బారిన పడింది. చివరి ప్రయత్నంగా పురుగు మందులను పిచికారీ చేసినా ఫలితం లేకపోయింది.



● నర్సింహులపేట మండలం జగ్గుతండా గ్రామశివారు చింతలతండాకు చెందిన రైతు బానోతు బాలాజీ మూడున్నర ఎకరాల్లో పత్తి వేశారు. రూ. లక్ష వరకు పెట్టుబడి వ్యయం చేయగా భారీ వర్షాలతో పూత, పిందెలు రాలిపోయాయి. ఎరువుల దుకాణదారుల సూచన మేరకు పలు రకాల పురుగు మందులు పిచికారీ చేసినా ఫలితం కానరాలేదు. పది క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వచ్చింది. పంటకు గులాబీ పురుగు ఆశించడంతో శుక్రవారం ట్రాక్టర్‌తో దున్నించి తొలగించారు.



● గోపాతండాకు చెందిన తాజా మాజీ సర్పంచి అజ్మీర లక్ష్మి రూ. 60 వేలు వెచ్చించి రెండెకరాల్లో పత్తి సాగు చేశారు. భారీ వర్షాలకు పంట పూత, పిందెలు రాలిపోయి పెరుగుదల నిలిచిపోయింది. పురుగు మందులు వాడినా ఆరు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. తెగుళ్లు, వానరాల నుంచి కాపాడుకోలేక పంటను పశువులకు మేతకు వదిలేశారు..

-న్యూస్‌టుడే, నర్సింహులపేట

జిల్లాల వారీగా..	వరంగల్	జనగామ	భూపాలపల్లి	మహబూబాబాద్	హనుమకొండ	ములుగు
● ఎకరాలు	1,19,910	1,16,000	93,460	79,632	77,330	20,740
● పత్తి దిగుబడి అంచనా (ఎకరానికి 6 క్వింటాళ్ల చొప్పున)	7,19,460	6,96,000	5,60,760	4,77,792	4,63,980	1,24,441

విలీన గ్రామాలపై వివక్ష తగదు


సమావేశంలో పాల్గొన్న మేయర్ సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీతాలు తీసుకోవడం లేదా? ప్రజలు ఫోన్లు చేస్తుంటే ఎందుకు స్పందించరు?, విలీన గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు అధ్వానంగా ఉన్నాయి.. ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోరా అంటూ వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్.నాగరాజు నగరపాలక సంస్థ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం బల్దియా సమావేశ మందిరంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 1, 2, 14, 43, 44, 45, 46, 55, 56, 64, 65, 66 డివిజన్లలో కొనసాగుతున్న పనులు, టెండర్లు, ప్రతిపాదనల్లో ఉన్న పనుల తాజా పురోగతి, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై రెండున్నర గంటల పాటు సమీక్ష సమావేశం జరిగింది. తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, లీకేజీలు అరికట్టాలని, సమయపాలన పాటించాలని, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చూడాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు. ఇంటింటా చెత్తసేకరణ రోజూ చేపట్టాలని, చెత్త తరలింపు, మురుగు కాలువల శుభ్రత పనులు చేయాలన్నారు. టెండర్లు పూర్తయిన పనులు ప్రారంభించాలని, ఉద్దేశపూర్వకంగా పనులు చేయని గుత్తేదారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ విలీన గ్రామాల్లో పట్టణ వాతావరణం కల్పించేందుకు కూడళ్లు, ప్రధాన రహదారుల్లో సెంట్రల్ డివైడర్లు, లైటింగ్, గ్రీనరీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. స్థానిక కార్పొరేటర్లతో అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వర్ధన్నపేట పరిధిలోని విలీన గ్రామాల్లో రూ. 114 కోట్లతో 21 పనులు చేపట్టామని, 5 పూర్తయ్యాయని వివరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి, ఎస్‌ఈ రాజయ్య, ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజిరెడ్డి, సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, 'కుడా' ఈఈ భీంరావు, టీఎస్పీడీసీఎల్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్ల బదిలీలు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: వరంగల్ పోలీసు కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్, సీసీఆర్‌బీలో పనిచేస్తున్న వారిని బదిలీ చేస్తూ సీపీ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న శ్రవణ్‌కుమార్‌ను పాలకుర్తికి, భిక్షపతిని కొడకండ్లకు, సీసీఆర్‌బీ నుంచి టాస్క్‌ఫోర్స్ విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌ను బచ్చన్నపేటకు బదిలీ చేశారు.



అరుణాచలానికి ఆర్టీసీ బస్సు

హనుమకొండ చౌరస్తా, న్యూస్‌టుడే: తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణకు హనుమకొండ బస్టాండు నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్టీసీ రీజియన్ మేనేజర్ డి.విజయభాను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 15న కార్తిక పౌర్ణమి సందర్భంగా జరిగే గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును వరంగల్-1 డిపో నుంచి ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 13న బస్సు బయలుదేరి కాణిపాకం, వెల్లూరు మీదుగా 14న సాయంత్రం 7గంటలకు అరుణాచలం చేరుకుంటుందన్నారు. యాత్ర ప్యాకేజీ టికెట్ పెద్దలకు రూ.4,500, పిల్లలకు రూ.3 వేలుగా సంస్థ రుసుం నిర్ణయించిందన్నారు. ఆసక్తి ఉన్నవారు tsrtconline.inలో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం 9959226056, 9494107944 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ప్లాస్టిక్ కవర్లు అరి'గేదె'లా..

వరంగల్ మహా నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం మూగజీవాల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టడంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. వీధుల్లో పడేసిన వ్యర్థాలను సిబ్బంది సకాలంలో ఎత్తివేయడం లేదు. ఆహారం కోసం వచ్చిన పశువులు కవర్లను తిని అనారోగ్యం పాలవుతున్నాయి. నగరంలోని 31వ డివిజన్ న్యూశాయంపేట కూడలి సమీపంలో కనిపించిన దృశ్యం ఇది. - న్యూస్‌టుడే, న్యూశాయంపేట



ఉత్సాహంగా 'ఎస్‌జీఎఫ్‌ఐ' ఎంపిక పోటీలు


మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య


కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్‌ఐ(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) అండర్-19 క్రీడ ఎంపిక పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నాలుగు రోజులపాటు జరిగే క్రీడా పోటీలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న జూనియర్ కళాశాల క్రీడాకారులు హాజరయ్యారు. ముఖ్యఅతిథులుగా హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. క్రీడల కోటాలో ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాలు పొందవచ్చని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని తెలిపారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విజయమే లక్ష్యంగా క్రీడాకారులు ఆడాలని, రాష్ట్ర, జాతీయస్థాయిలో జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. హనుమకొండకు చెందిన ఐరీస్ అర్జున్ ప్రపంచ పోటీల్లో రాణించి సుప్రసిద్ధ వ్యక్తిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిని ఆకర్షించారన్నారు. రూ. 25 లక్షల నజరానా అందించారని గుర్తు చేశారు. అనంతరం కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. ఈనెల 25, 26, 28, 29 తేదీల్లో క్రీడా పోటీలు ఉంటాయని హనుమకొండ జిల్లా యువజన, క్రీడల అధికారి, ఎస్‌జీఎఫ్‌ఐ కార్యదర్శి అశోక్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్, హనుమకొండ, వరంగల్ జిల్లాల ఇంటర్మీడియట్ అధికారులు గోపాల్‌రావు, శ్రీధర్, పీడీలు గోపీ, సతీష్, ప్రభాకర్, శ్యాంప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, లిల్లీ ఫ్లోరెన్స్, డీఎస్‌ఏ కోచ్‌లు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం సహించం


నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా, వేదికపై డీసీపీలు షేక్‌సలీమా, రాజమహేంద్రనాయక్, రవీందర్, అదనపు డీసీపీ రవి

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: పోలీసు అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం కమిషనరేట్‌లో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఠాణాల వారీగా నమోదైన కేసులు, నిందితుల అరెస్టు, కేసు విచారణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఠాణాల పరిధిలో జరిగే అన్ని కార్యక్రమాలపై ముందస్తు సమాచారం అధికారులు సేకరించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే కథనాలపై దృష్టి పెట్టాలని సూచించారు. వదంతులను వ్యాప్తి చేసే వ్యక్తులు, సంస్థలపై నిఘా పెంచాలన్నారు. ఎవరైనా బాధితులు కమిషనరేట్‌లో ఫిర్యాదు చేసినా వాటిని ఆయా ఠాణాలకు పంపిస్తున్నామని, వాటిపై సమగ్రంగా విచారణ చేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ యాంటీ డ్రగ్స్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బందికి రివార్డులను అందించారు. డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీ రవి తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత

సుబేదారి, న్యూస్‌టుడే: భూగర్భ జలాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందని అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి అన్నారు. 'భూగర్భ జలాలు, నీటి వనరుల పరిరక్షణ' అంశంపై శుక్రవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరంలోని హోటళ్లు, షాపింగ్ మాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్‌లలో రాష్ట్ర భూగర్భ నీటి చట్టాన్ని అమలు చేయాలన్నారు. జిల్లా భూగర్భ జలవనరుల శాఖ అధికారి తైలాట్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. ప్రతి నెల భూగర్భ జలమట్టం నివేదికలను ప్రభుత్వానికి పంపిస్తున్నామన్నారు. సమావేశంలో ఆర్డీవో నారాయణ, తహసీల్దార్లు బావుసింగ్, వెంకట్ భాస్కర్, విద్యుత్తు శాఖ అధికారి జగదీష్ బాబు, డీఆర్‌డీఏ శ్రీనివాస్‌రావు, భూగర్భ జలశాఖ అధికారులు పాల్గొన్నారు.

నేడు బీసీ సంఘాలతో సమావేశం

విద్యానగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర బీసీ కమిషన్ నవంబరు 2న జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో శనివారం బీసీ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా ఉప సంచాలకుడు జి.రాంరెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు హనుమకొండలోని బీసీ స్టడీసర్కిల్‌లో సమావేశం ఉంటుందని, సంఘాల ప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని కోరారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
హన్మకొండ చౌరస్తా శాఖ
బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి ఖాతాదారులకు తెలియజేయునది ఏమనగా, బ్యాంకు [illegible]

ప్రదేశం: హన్మకొండ
తేది: 25-10-2024
సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్, తెలంగాణ నార్త్ రీజియన్

యూనియన్ బ్యాంక్ Union Bank of India
రీజినల్ కార్యాలయం: వరంగల్
#4-7-152, రీజినల్ ఆఫీసు, ... వరంగల్-506001.
మొబైల్ నెం.8328518061

లీజుకు ప్రాంగణం కావలెను

[illegible] www.unionbankofindia.co.in/eprocurementportal eprocure.gov.in ... 25-11-2024 సా. 4.00 గం.ల ... [illegible]

తేదీ: 26-10-2024 సం/- రీజినల్ హెడ్, వరంగల్

AUTO — వాహనాల అమ్మకం
REAL ESTATE — ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాలు అమ్మకాలు.. కొనుగోళ్లు..
JOBS — ఉద్యోగాల భర్తీ...
TO LET — ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు
PERSONAL CLASSIFIEDS — మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
BUSINESS SERVICES — బ్యూటీ పార్లర్లు, ఫోటోగ్రఫీ, బిజినెస్ వ్యవహారాలు...

5 లైన్ల బ్లాక్ & వైట్ ప్రకటన రూ.430/- B/W రూ.495/- Col మాత్రమే

ఈనాడు క్లాసిఫైడ్స్
హనుమకొండ: 8008001791, 8008695558, 8008559193
వరంగల్: 8008559192, 8008550241
భూపాలపల్లి: 9848893658
మహబూబాబాద్, జనగామ: 8008001791

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECCC (21018), జె.పి.యన్.రోడ్డు, వరంగల్-506002. Ph: 0870-2424709, 2424707.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)
A/c. No's. Home Loan: 30033647582, Home Top-up 32871920734, OD ABL: 34843489828

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECCC-21018, వరంగల్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 సందలి సెక్షన్ 13(12)తో చదువుకొనే అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: 1) మెస్సర్స్ సుజాత ఎంటర్ ప్రైజెస్, యజమాని: శ్రీమతి పాలకుర్తి సుజాత,** హెచ్.నెం. 3-107/7, వర్ధన్నపేట, పాత పెట్రోల్ పంప్ దగ్గర, వరంగల్-506002. **2) శ్రీ పాలకుర్తి సారంగపాణి, తండ్రి: యాకయ్య, 3) శ్రీమతి పాలకుర్తి సుజాత, భర్త: పాలకుర్తి సారంగపాణి, ఇరువురి చిరునామా:** హెచ్.నెం. 3-107/7, వర్ధన్నపేట, పాత పెట్రోల్ పంప్ దగ్గర, వరంగల్-506002. **ఇక్కడ కూడా:** హెచ్.నెం. 1-7-932/A, అడ్వకేట్ కాలనీ, బాలసముద్రం, హన్మకొండ వారిని నోటీసులో ఉదహరించబడిన **డి.04-07-2024 తేదీనాటికి బకాయిసొమ్ము రూ.22,88,313/-** (అక్షరాల ఇరవై రెండు లక్షల ఎనభై ఎనిమిది వేల మూడు వందల పదమూడు **రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు & అనుషంగిక ఖర్చులు** సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **డి.04-07-2024న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.**

ఋణగ్రహీతలు / హామీదారులు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **21 తేదీ అక్టోబర్ 2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారికి **డి.21-10-2024 నాటికి రూ.28,62,990/-** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల తొంభై రూపాయలు మాత్రమే) **+ డి.22.10.2024 తేదీ నుండి వడ్డీ & ఖర్చులు** మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి** ఛార్జికి లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖాపుంచిన స్థిరాస్తి యొక్క వివరములు

బహుమతి దస్తావేజు నెం. 3137/2006 ద్వారా శ్రీ పాలకుర్తి సారంగపాణి & పాలకుర్తి సుజాత పేరునగల ఆస్తి. వరంగల్ సిటీ మరియు జిల్లా, వార్డు నెం.1, బ్లాక్ నెం.7, వరంగల్ కార్పొరేషన్ లిమిట్స్, హన్మకొండ, హంటర్ రోడ్డు ఏరియా, కార్పొరేషన్ నెం.1-7-932/2 నందు 280.00 చ॥లకు సమానమైన 234.10 చ॥మీ॥ విస్తీర్ణముగల ఏకశిల కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్లాట్ నెం.114 (డి.పి.నెం.38/2001 లోని ప్లాట్ నెం.73) మరియు అందులోని ఆర్‌సిసి భవనము (గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్)కు సంబంధించిన యావదాస్తి. **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** కొనుగోలుదారునికి చెందిన హెచ్.నెం.1-7-932/A; **పడమర:** శ్రీ లక్ష్మణ్‌బాబుకు చెందిన ఇల్లు; **ఉత్తరం:** మోహన్‌రెడ్డికి చెందిన హెచ్.నెం.1-7-932; **దక్షిణం:** 33'-0" వెడల్పుగల రోడ్డు.

తేది : 21-10-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : వరంగల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంకు Canara Bank (ఒక భారత ప్రభుత్వరంగ సంస్థ) Syndicate
చైతన్యపురి శాఖ
ఇ.నెం. 1-1-904, సిద్ధార్థనగర్, ఫాతిమా కాంప్లెక్స్ దగ్గర, హన్మకొండ, వరంగల్-506004

ఇ-వేలం అమ్మకం ప్రకటన

వేలం తేది మరియు సమయం: 27.11.2024 ఉ.11.30 గం.నుండి మ.12.30 గం.వరకు (అమ్మకం పూర్తయ్యేవరకు ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత ఎక్స్‌టెన్షన్స్‌తో) ధరావతు డిపాజిట్‌కు చివరి తేది: 26.11.2024 సా.5.00 గం.వరకు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) యొక్క నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారెంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ఛార్జిచేయబడిన మరియు చైతన్యపురి శాఖ యొక్క అధీకృత అధికారిచే సంభావిత/భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువతెలిపిన స్థిరాస్తి, కెనరా బ్యాంక్ యొక్క చైతన్యపురి శాఖకి రావల్సిన బకాయిలు **రూ.19,75,159.88 పైసలు (పందొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల ఒక వంద యాభై తొమ్మిది రూపాయలు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)** (20.09.2021 నాటికి కాంట్రాక్చువల్ బకాయి) రాబట్టుకునేందుకు 27.11.2024న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

రుణగ్రహీత (ల) & గ్యారంటర్ల పేరు మరియు చిరునామా: మెసర్స్ శ్రీ రాచర్ల సుధాకర్, తండ్రి రాజమల్లు, ఇంటి నెం.3-39, గోపాలపురం గ్రామం, హన్మకొండ మండలం, వరంగల్ 506001, **గ్యారంటర్లు: శ్రీ దురిశెట్టి చంద్రమౌళి,** తండ్రి ఐలయ్య, ఇంటి నెం.2-30/3, నడికిడ గ్రామం, పరకాల మండలం, వరంగల్ 506391.

ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరం: వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, గోపాలపురం గ్రామ పంచాయతీ బోర్డ్ వద్ద గల సర్వే నెం.6/బి లోని 267.00 చ.గజాలు (223.23 చ.మీటర్లు) విస్తీర్ణ ఇంటి నెం.35-3-39 (పాత 3-39) గల ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** 10'-0 వెడల్పు రోడ్, **పడమర:** రమేశ్ ప్లాట్, **ఉత్తరం:** లావుడ్య కిషన్ ఖాళీ ప్లాట్, **దక్షిణం:** వి. వెంకటాచారి ఇంటి నెం.3-39.

రిజర్వు ధర: రూ.71,68,900/- ధరావతు (ఇఎండి): రూ.7,16,890/-

బ్యాంక్‌కు తెలిసిన ఎన్కంబ్రెన్సులు లేవు. వేలం ఆన్‌లైన్ పోర్టల్ http://ebkray.in ద్వారా నిర్వహించబడుతుంది. రిజర్వు ధరలో 10% ధరావతును నేరుగా **మెసర్స్ PSB అలయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్** (E-bkray పోర్టల్) యొక్క ఇ-వాలెట్‌లో చెల్లించాలి లేదా చలాన్ జనరేట్ చేయడం ద్వారా సదరు చలాన్‌లో తెలిపిన విధంగా ఖాతా వివరాలతో RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ధరావతును చెల్లించాలి.

☛ బ్యాంక్‌కు తెలిసిన ఎన్కంబ్రెన్సులు లేవు ☛ ఆస్తి బ్యాంకు యొక్క లాంఛనప్రాయ స్వాధీనత క్రింద ఉన్నది.

విక్రయ సవివర నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఇచ్చిన "ఇ-వేలం" లింక్‌ను చూడగలరు లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళలలో బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్, చైతన్యపురి వారిని ఫోన్ నెం.7382932273/ 9666762345పై సంప్రదించగలరు.

తేది: 25.10.2024, ప్రదేశం: హన్మకొండ సం/- అధీకృత అధికారి/ కెనరాబ్యాంక్

(c) eenadu

వంతెన కూలింది.. కాలినడకే దిక్కైంది!



ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు రాకపోకలు మెరుగుపర్చేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి- పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్యలోని మానేరు వాగుపై నిర్మిస్తున్న వంతెన పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నిర్మాణ పనులు జరుగుతుండగానే ఈ ఏడాది ఏప్రిల్, జులైలో రెండుసార్లు వంతెన గడ్డర్లు కూలిపోయాయి. 2016లో రూ.51.60 కోట్లు మంజూరు కాగా.. అప్పటి నుంచి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ క్రమంలో గాలి దుమారానికి ఏప్రిల్‌లో 2-3 పియర్ల మధ్యలో మూడు గడ్డర్లు, జులో 17-18 పియర్ల మధ్యలో 5 గడ్డర్లు కూలిపోయి ధ్వంసమయ్యాయి. అప్పటి నుంచి పనులు నిలిచిపోయాయి. దీంతో రెండువైపులా వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.. కూలీ పనులకు వెళ్లేవారు వాగు వరద ప్రవాహంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.. వెంటనే పనులు ప్రారంభించేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

–ఈనాడు, హనుమకొండ, న్యూస్‌టుడే టేకుమట్ల



వీరు పెద్దపల్లి జిల్లా ఓడేడు గ్రామానికి చెందిన కూలీలు. నిత్యం 500 మంది వరకు వాగులో నుంచి నడుచుకుంటూ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలానికి కూలీ పనులకు వస్తుంటారు. వాగు ప్రవహిస్తే ఇరువైపులా కాలినడక రాకపోకలు సైతం నిలిచిపోతాయి..

ఈ ప్రయాణం ప్రమాదం



పత్తి పంట దిగుబడులు వస్తుండటంతో వ్యవసాయ కూలీలకు డిమాండ్ పెరిగింది. హనుమకొండ జిల్లా పరకాల నుంచి నిత్యం వందలాది మంది మహిళా కూలీలు ట్రాక్టర్లు, ఆటోల్లో ఇతర గ్రామాలకు వెళ్తున్నారు. వాహనాల్లో పరిమితికి మించి కూలీలను ఎక్కించుకొని తీసుకెళ్తున్నారు. పరకాలలోని వెల్లంపల్లి రోడ్డులో గురువారం కొందరు మహిళలు ఇలా ఆటో వెనుక భాగంలో నిలబడి ప్రమాదకరంగా ప్రయాణించారు. ప్రమాదం జరగకముందే పోలీసులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. – న్యూస్‌టుడే, పరకాల


నేడు ముదిరాజ్ కుల వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



నర్సంపేట, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు' పెళ్లి పందిరి. నెట్ ముదిరాజ్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రెండు రోజులు నిర్వహిస్తోంది. నర్సంపేట కోర్టు హాలు వెనుక ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ వేదికగా ఈ కార్యక్రమం ఉంటుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు అక్టోబరు 26, 27 తేదీల్లో (శని, ఆదివారాల్లో) ఉదయం 9 సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవాలి. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్‌లో యాప్ ద్వారా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయాల్సిన వధూవరుల బయోడెటా, ఫొటోలు 83744 45190, 80080 02165 వాట్సాప్ నెంబర్లకు పంపించాలి. మరిన్ని వివరాలకు ఆ నంబర్లలో సంప్రదించాలి.


కాళోజీ కళాక్షేత్రం

● అత్యాధునిక హంగులతో నిర్మాణం పూర్తి



రాష్ట్ర సాంస్కృతిక రాజధానిగా పేరొందిన ఓరుగల్లుకు గర్వకారణంగా నిలిచే కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఇది ఉమ్మడి వరంగల్‌కే తలమానికంగా నిలవనుంది. పలుకుబడుల కవితలతో ప్రజాకవిగా.. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి దాతగా పేరొందిన ఓరుగల్లు ముద్దుబిడ్డ కాళోజీ నారాయణరావు స్మారకార్థం హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో కళలకు నిలయంగా ఇది వెలుగొందనుంది.

– న్యూస్‌టుడే, వరంగల్ సాంస్కృతికం



ఓరుగల్లుకు మణిహారం..

- ● మొత్తం విస్తీర్ణం: 4.2 ఎకరాలు
- ● నిర్మాణం: 4 అంతస్తులు
- ● మొత్తం భవన నిర్మాణం: 6172 చదరపు అడుగులు
- ● ప్రహరీతో పాటు గార్డెన్, పార్కింగ్ కలిపి: 95,548 చ.అ
- ● వ్యయం: రూ.95 కోట్లు



ఆడిటోరియంలో సభావేదిక, పైన విద్యుద్దీపాలు

ప్రాంగణం ఆహ్లాదకరంగా.. కళాక్షేత్రం ఆవరణలో ఆహ్లాదకరమైన గార్డెన్‌తో పాటు పార్కింగ్ సదుపాయం ఉంది. ఇందులో రకరకాల పూలు, అలంకరణ మొక్కలు నాటారు. లోపలికి వెళ్లగానే పచ్చని మొక్కలు స్వాగతం పలుకుతాయి. ప్రవేశమార్గంలో కాళోజీనారాయణ రావు విగ్రహం దర్శనమిస్తుంది.



రవీంద్రభారతికి దీటుగా : హైదరాబాద్ రవీంద్ర భారతికి దీటుగా ఆడిటోరియం ఉంటుంది. రవీంద్రభారతి ఆడిటోరియం సీటింగ్ సామర్థ్యం 980. అదే కళాక్షేత్రంలో 1127 కుర్చీలు ఏర్పాటు చేశారు. ఇందులో అప్పర్ బాల్కనీలో 286 మంది కూర్చోవచ్చు. మిగతావి వరుస క్రమంలో కింద భాగంలో ఉంటాయి. సినిమా టాకీసును మించిన ఆధునిక సదుపాయాలు కల్పించారు. ఆడిటోరియం లోపలికి వెళ్లగానే కళ్లు విప్పారుతాయి. సభావేదికపై కెనరా లైటింగ్స్ ఆడియో, వీడియో సెట్టింగ్స్ చేశారు. స్టేజి వెనుక, ఇరువైపులా బాలురు, బాలికల కోసం 4 గ్రీన్ రూమ్స్, అతిథులు, నిర్వహణ కోసం 12 గదులు ఉన్నాయి. ఒకేసారి 500 మందికి పైగా వేదికపై కూర్చునేలా భారీ వేదిక నిర్మించారు. ప్రవేశ మార్గంలో ఇరు వైపులా సువిశాలమైన కారిడార్స్ నిర్మించారు. నిరంతర విద్యుత్తు సరఫరా కోసం ఆధునిక జనరేటర్ ఏర్పాటు చేశారు. ఆడిటోరియం లోపలికి వెళ్లడం, బయటకు రావడానికి రెండు వైపులా కలిపి ఆరు తలుపులు ఉన్నాయి.






కాళోజీ జ్ఞాపకాలతో ఆర్ట్ గ్యాలరీ


కాళోజీ నారాయణరావు తొలి, మలి దశ ఉద్యమాల్లో పాల్గొన్న చిత్రాలు, ఆయన సాధించిన పురస్కారాలతో ప్రత్యేకంగా ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు చేశారు. జిల్లాలోని కవులు, కళాకారులతో పాటు ప్రముఖుల చేతుల మీదుగా పొందిన పురస్కారాలు, సరదాగా ముచ్చటించిన అరుదైన చిత్రాలను ఇక్కడ చూడొచ్చు.





గ్రంథాలయం ఏర్పాటు చేయాలి..

కాళోజీ నారాయణరావు 1930 నుంచి గ్రంథాలయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఉండాలనేది ఆయన ఆకాంక్ష. స్వరాష్ట్ర సాధన కోసం ఆయన అనేక పుస్తకాలు రచించారు. కవితలు, సూక్తులతో ప్రజలను చైతన్యపరిచారు. మరాఠీ, ఆంగ్లం, ఉర్దూ బాషల్లో పండితుడు. అనేక ఇతర భాషా గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. నా భారతదేశ యాత్ర, పార్థివ వ్యయం, కాళోజీ కథలు, నా గొడవ, జీవనగీత, తుది విజయం మనది, తెలంగాణ ఉద్యమ కవితలు, ఇదీ నా గొడవ, బాపూ! బాపూ! బాపూ! లాంటి అనేక కవితా సంపుటాలు రచించారు. ఆయన రచనలతో కళాక్షేత్రంలో ప్రత్యేకంగా గ్రంథాలయం ఏర్పాటు చేస్తే భావి తరాలు వాటి గొప్పతనం తెలుసుకునే అవకాశం ఉంది.





విద్యుత్తు తీగలకు.. ఊతమైన కర్ర

జనగామ మండలం మరిగడి గ్రామంలో పలు చోట్ల వ్యవసాయ బావుల వద్ద విద్యుత్తు తీగలు తక్కువ ఎత్తులో యమపాశాల్లా వేలాడుతున్నాయి. ప్రస్తుతం వరి కోతల సీజన్ కావడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయోనని రైతులు, వరి కోత యంత్రాల యజమానులు ఆందోళన చెందుతున్నారు. గానుగుపహాడ్-మరిగడి రహదారి పక్కన ఓ రైతు పొలంలో 11 కె.వి విద్యుత్తు తీగలు వేలాడుతుండగా, రైతు పైకి లేపేందుకు ఓ కర్రను ఏర్పాటు చేశారు ఇలా.. వర్షాలు కురిస్తే భూమికి ఎర్తింగ్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ విషయమై ఎన్పీడీసీఎల్ జనగామ రూరల్ ఏఈ మధును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. వెంటనే మిడిల్ స్తంభాన్ని ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, జనగామ రూరల్

నిలిచిపోయిన గూడ్స్ రైలు

కేసముద్రం, న్యూస్‌టుడే: విజయవాడ - కాజీపేట మార్గంలో వెళ్తున్న ఓ గూడ్స్ రైలు ఓవర్‌హెడ్ ఎలక్ట్రిఫికేషన్ (ఓహెచ్‌ఈ)లో సాంకేతిక లోపం ఏర్పడి తాళ్లపూసపల్లి, కేసముద్రం రైల్వే స్టేషన్ల మధ్య 428 కి.మీ., వద్ద శుక్రవారం ఉదయం 8.15 గంటలకు నిలిచిపోయింది. రైల్వే అధికారులు మరో రైలు ఇంజిన్‌ను కేసముద్రం నుంచి తెప్పించి ఆగిన గూడ్స్‌కు అమర్చడంతో 9.20 గంటలకు కదిలింది. ఆ మార్గంలో వెళ్తున్న పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. మహబూబాబాద్‌లో కోర్బా ఎక్స్‌ప్రెస్, సింగరేణి, డోర్నకల్‌లో శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్లు సుమారు గంటపాటు నిలిచిపోయాయి.

ప్రజల అర్జీలు పరిశీలించిన మంత్రి సురేఖ



లేబర్‌కాలనీ, న్యూస్‌టుడే: వరంగల్ ఓసిటీలోని తన క్యాంపు కార్యాలయానికి రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం వచ్చారు. నగరంలోని పలు డివిజన్ల నుంచి నాయకులు, ప్రజలు తరలివచ్చి మంత్రికి విజ్ఞాపన పత్రాలు అందించారు. వరంగల్ వెంకట్రామా టాకీస్ సమీపంలోని శ్మశానవాటిక స్థలాన్ని కొందరు ఆక్రమించి భవనం కట్టి అద్దెకిచ్చారని మంత్రి దృష్టికి తెచ్చారు. కబ్జా అంశంపై వరంగల్ తహసీల్దారు ఎండీ ఇక్బాల్‌కు ఫోన్ చేసి మంత్రి ఫిర్యాదుకు సంబంధించిన అంశంపై తనకు పూర్తి వివరాలు కావాలని కోరారు. సమస్యల ఆధారంగా సంబంధిత అధికారులకు తగు ఆదేశాలిచ్చి అక్కడికక్కడే పరిష్కారానికి కృషి చేశారు.

హరిత పర్వతాలు.. పైన హిమాలయాలు...!



అక్కడి పరిసరాలన్నీ హరిత వర్ణంతో ముసుగేసినట్లు కనిపిస్తాయి. దేశ సరిహద్దుల్లో ఉన్న హిమాలయాలు లాగా హరిత కొండలు కనువిందు చేస్తాయి. ఆకాశం పైన ధవళ వర్ణంలో ఉన్న మేఘాలు మంచు కొండల్ని తలపిస్తున్నాయి. ధర్మసాగర్, వేలేరు, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల పరిధిలో విస్తరించిన ఇనుపరాతి గుట్టల ప్రకృతి రమణీయత కట్టిపడేస్తోంది. ఈత చెట్టును ఆవాసంగా మార్చుకుని ఉన్న గిజిగాని పక్షుల గూళ్లు ఆకాశంలో ఉన్న భ్రాంతి కలుగుతోంది. హనుమకొండ జిల్లా వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామ శివారులో తీసిన సుందర చిత్రాలు. – ఈనాడు, హనుమకొండ



చికెన్ ధరలు వెన్‌కాబ్ (కిలో వెల రూపాయలలో)		
ఫాం: 115	డ్రెస్డ్: 199	
రిటైల్: 137	స్కిన్‌లెస్: 226	

కేఎంసీలో పరిశోధనోత్సవం ప్రారంభం



క్విజ్ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య విద్యార్థులు



అస్థిపంజరంతో ఫొటో..



సీపీఆర్‌తో ప్రాణాలు నిలపడం ఎలానో వివరిస్తూ..

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: కాకతీయ వైద్య కళాశాల ఎన్ఆర్ఐ భవనంలో 'కాకతీయ రీసెర్చ్ ఇనిషియేటివ్ ఫర్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్నోవేషన్స్' (కృతి) రెండో పరిశోధనా దినోత్సవ సదస్సు శుక్రవారం మొదలైంది. రాష్ట్రంలోనే మొదటి సారి అండర్ గ్రాడ్యుయేట్, పీజీ విద్యార్థులను క్లినికల్ వైద్యంతోపాటు పరిశోధనల వైపు మళ్లించడానికి నిర్వహిస్తున్న ఈ సదస్సుకు రాష్ట్రం సహా, దేశం నలుమూలల నుంచి వచ్చిన వైద్యవిద్యార్థులు హాజరయ్యారు. కేఎంసీ యూఎస్‌ఏ అల్యూమిని, కాకతీయ రీసెర్చ్ ఇనిషియేటివ్ ఫర్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్నోవేషన్స్ కన్వీనర్ డాక్టర్ సుజిత్ ఆర్ పున్నం, డాక్టర్ వేణు జి.బత్తిని అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో మొదటిరోజు డిబేట్, హ్యాకథాన్, జెపార్డీ(ఇండియాలోనే అతిపెద్ద మెడ్ క్విజ్) పోటీలు నిర్వహించారు. వైద్యపరిశోధనకు ఉపయోగపడేలా ఆటపాటలతో కూడిన క్విజ్ పోటీలు ఆకట్టుకున్నాయి. ఎన్ఆర్ఐ భవనం ఆవరణలో ఏర్పాటుచేసిన స్టాళ్లలో జూనియర్ వైద్యవిద్యార్థులకు సీనియర్ విద్యార్థులు వైద్య అవగాహన కల్పించారు. ఇందులో శరీర నిర్మాణం, డయాలసిస్ ద్వారా కృత్రిమ రక్తశుద్ధి విధానం, గుండె పనితీరు. కార్డియాక్ అరెస్టు అయిన వ్యక్తిని సీపీఆర్ చేయడం ద్వారా ఎలా బతికించొచ్చు అనే అంశాలపై అవగాహన కల్పించారు. వైద్య పరికరాలు, విజ్ఞానానికి సంబంధించి ఏర్పాటుచేసిన స్టాళ్లలో వైద్య పదజాలంతో కూడిన ఆటలు నిర్వహించారు.



వివిధ స్టాళ్ల వద్ద విద్యార్థులు

కేయూ ఈఈఈ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలిగా సుమలత



ఉప కులపతి నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న సుమలత

విద్యానగర్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగం నూతన పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలిగా సహ ఆచార్యులు సుమలత నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత అధ్యక్షులు కె.చీనా నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించి, ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగుతారు. సుమలతకు 14 ఏళ్ల బోధనానుభవం ఉంది. ఎన్ఎస్ఎస్ అధికారిగా, హాస్టల్ అదనపు సంచాలకులుగా, ఈఈఈ విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వహించారు. ఉప కులపతి ఆచార్య కె.ప్రతాపరెడ్డి నుంచి ఆమె నియామక ఉత్తర్వులు అందుకున్నారు.

సైకిల్ సవారీ.. ఆరోగ్యమేమరి..



డిజిటల్ మీటర్



సైకిల్‌పై రయ్‌మంటూ వెళ్తున్న యువకుడు హనుమకొండలోని వికాస్‌నగర్‌కు చెందిన తోకల రాజురెడ్డి. తాను రోజూ భవన నిర్మాణ అవసరాల నిమిత్తం నగరంలో సైకిల్‌పైనే సుమారు 40 కిలోమీటర్లు తిరుగుతానని చెబుతున్నారు. దీనికి బ్యాటరీతో కూడిన మోటారు కూడా ఉండటంతో 15 కిలోమీటర్లు తొక్కుతూ.. మిగతాది బ్యాటరీ మోటారు ఆన్‌చేసి వెళ్తుంటానని తెలిపారు. ఒకసారి ఛార్జింగ్ చేస్తే 50 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయొచ్చని చెప్పారు. సైకిల్‌కు ఏడు గేర్లు ఉంటాయని, హ్యాండిల్‌కు వేగాన్ని సూచించే డిజిటల్ మీటరు కూడా ఉంటుందన్నారు. ఇది వరకు తనకు బుల్లెట్ బండి ఉండేదని, దానికి ఇంధన ఖర్చు ఎక్కువ అవుతుండటంతో రెండు నెలల కిందట రూ.50 వేలు వెచ్చించి ఈ సైకిల్ కొన్నానని తెలిపారు. ప్రస్తుతం నెలకు సుమారు రూ.3 వేలకుపైగా ఆదా అవుతోందని, సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగా ఉంటున్నానని ఉత్సాహంగా చెప్పారు. – ఈనాడు, హనుమకొండ

EENADU Classifieds

BUSINESS SERVICES | PERSONAL CLASSIFIEDS | REAL ESTATE

WANTED DEALERS/AGENTS

SRILALITHA
● RICE
● IDLY RAVVA ● RICE RAVVA
● ATTA ● MAIDA ● SUJI
Valuthimmapuram Road, Peddapuram, A.P.
ఈ క్రింది ఏరియాలకు ఔట్లెట్ నిర్వహించుటకు కావలెను.
జనగాం, భూపాలపల్లి, కరీంనగర్, సిద్దిపేట, నిజామాబాద్, నర్సన్‌పేట, సదాశివపేట. సంప్ర:
98481 32325
83175 11697
94948 54544

FOR SALE

HNK ఏకశిలాపార్క్‌కు దగ్గరలో Prime లొకేషన్‌లో Modern Food Court స్టాల్స్ & ఫర్నీచర్‌తో సహ మంచి రన్నింగ్ కండీషన్ గల Food Court అమ్మబడును/ లీజుకు ఇవ్వబడును. సంప్ర: 9949553514.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

అంజనీ వాటర్ ప్రూఫింగ్: రూఫ్, స్లాబ్, సైడ్ వాల్స్, ట్యాంక్స్, బాత్రూమ్స్, బిల్డింగ్ లీకేజీ సమస్యలను కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం॥ గ్యారెంటీతో చేయబడును. Ph: 9391324850.

LOST

డాక్యుమెంట్స్ పోయినవి
నా పేరు గుగులోతు సాయికుమార్, S/o. రామస్వామి, గ్రా॥, మం॥ నర్సంపేట, జి॥ వరంగల్ మా యొక్క దస్తావేజు నెం. 1203/2020 ఇంటి దగ్గర నుండి పెట్రోల్ పంపుకు వెళ్ళే మార్గం మధ్యలో పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు.
గుగులోతు సాయికుమార్ S/o. రామస్వామి గ్రా॥, మం॥ నర్సంపేట, జి॥ వరంగల్.
సెల్: 9003119352

పాస్‌పోర్ట్ పోయినది
I, VARDHU VENKATARANGARAO, S/o. Venkatarathnam, Age: 42 Years, R/o. H.No. 2-4-1338/A, Ashok Colony Hanumakonda City & District- 506001 T.S. హనుమకొండ, గోకుల్‌నగర్ (హౌసింగ్‌బోర్డ్) నందు గల మా పాత ఇల్లు నుండి మా కొత్త ఇల్లుకు షిఫ్టింగ్ చేస్తున్నప్పుడు నా యొక్క పాస్‌పోర్ట్ నెం. X2506783 గలది పోయినది. కావున దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు సంప్ర॥
9394507620

FLAT FOR SALE

Ready-to-Move New 2BHK 835 & 935 Sft Flats. Canara Nagar, Nr. Boduppal- Hyd, beside Ushodaya Super Market. Posh Locality. 9912211755.

HOUSE FOR SALE

HMDA Uppal Nr. Bus Depo, DMart B/S, Floor wise 24 Flats, Plots 200, 300, 80, 60 Sqy, G+1 House Chengicherla & 140 Sqy G+1+Pent. 9985191111.

LAND FOR SALE

వరంగల్ Near కాపులకనపర్తిలో 1:30 గుంటల భూమి అమ్మబడును. నియర్ టెక్స్‌టైల్ పార్కు దగ్గరలో 60 Ft. రోడ్డు బిట్టు గల భూమి అమ్మబడును. ✆ 9441791182.

Land for Sale. 2 ఎకరాల భూమి అమ్మబడును. నియర్ గిర్నిబావి దగ్గరలో 80 Ft. రోడ్డుగల భూమి అమ్మబడును. Cont: 9441791182.

PLOT FOR SALE

రాంపూర్‌లో హైదరాబాద్ హైవేకి 900 Meters దూరంలో Kuda లేఅవుట్ ప్లాట్ West Facing lo 220 గజాలు గలవు రేట్ గజానికి (అతి తక్కువ రేటుకే) 6,660 అమ్మబడును, నో బ్రోకర్స్. ✆ 9888399912, 9676840816.

కోమల్ల టోల్‌గేట్ దగ్గర Wgl to Hyd NH-163కి 2వ బిట్, జనగాం, యాదగిరి గుట్టలలో DTCP వెంచర్‌లో అతి తక్కువ ధరకే ప్లాట్లు అమ్మబడును స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9573735007.

ములుగు రోడ్డు దగ్గరలో ఆరెపల్లి NSR & ప్రతిమా హాస్పిటల్ దగ్గరలో & పరిసర ప్రాంతంలో 30 KM లోపు ఇండ్లు, ప్లాట్లు మరియు భూములు అమ్మబడును./ కొనబడును. సంప్ర: 9281131001.

హైదరాబాద్ to వరంగల్ హైవే ఫేసింగ్ DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. Contact: 9010054236

యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంకు లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రీసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Ph: 8106340199

JOBS

Wanted a Female Typist (minimum speed 40-50) and a Male/ Female Receptionist with good communication skills to work in a reputed Diagnostic centre, Hanamkonda. Cont.No. 9676042022, 9700288200.

MNC Companyలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను 2 వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ కావలెను. జీతం నెలకు 18,000 to 30,000. ✆ 8008994440.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్+ బో॥ Hyd. Ph: 9182260297.

ప్రముఖ హాస్పిటల్స్‌లో హౌస్‌కీపింగ్ స్టాఫ్ & సెక్యూరిటీ గార్డ్స్ Supervisors అర్జెంట్‌గా కావలెను. మంచి జీతం & PF and ESI సౌకర్యం కలదు. సంప్ర: 7794090011, 8978717181.

Office (Computer knowledge must) cum Godown Incharge required to work in Gas Agency, Salary: 10K, Call: 9676345361, 9912768127, Kashibugga, Labour Colony, Dharmaram will be preferred.

నయీంనగర్, హన్మకొండలో కోచింగ్ సెంటర్ నందు ఆన్ లైన్ క్లాసులు Adobe Premiere Pro పై ఎడిట్ చేయుటకు వీడియో ఎడిటర్ కావలెను. సంప్ర॥ 9948660031, 9948660043.

హనుమకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు టెలికాలర్స్, సిస్టమ్ వర్క్, రిసెప్షనిస్ట్ అర్జెంటుగా కావలెను. జీతం: 8,000 - 10,000/-. Ph: 8686688863

హైదరాబాద్ & తెలంగాణా జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా / ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978

SECURITY GUARDS

హనుమకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 12,000 - 14,000/-. Ph: 8309693457

TO BOOK YOUR CLASSIFIED
5 lines Advt.
B/W Rs. 430/-
Colour Rs. 495/- only
★ GST 5% అదనం
For Advertisement Enquiry
Please Contact to
80080 01791
80086 95558
80085 59193

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

గూడ్స్ బైపాస్ లైన్ మార్చాలని రైతుల రాస్తారోకో



ధర్మసాగర్, న్యూస్‌టుడే: నష్కల్ నుంచి కరుణాపురం, ఎలుకుర్తి, ధర్మసాగర్ మీదుగా ప్రతిపాదించిన గూడ్స్ బైపాస్ లైన్‌ను మార్చాలని డిమాండ్ చేస్తూ రైతులు శుక్రవారం ధర్మసాగర్‌లో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. బైపాస్ లైన్ పది గ్రామాలకు ఉరితాడంటూ నినాదాలు చేశారు. పాత ప్రతిపాదన ప్రకారం లైన్ వేయాలని డిమాండ్ చేశారు. వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు ఆందోళనకారులను అరెస్ట్ చేసి, వ్యక్తిగత పూచీకత్తుపై వదిలేశారు. కార్యక్రమంలో నాయకులు దుర్గయ్య, రైతులు రావుల భూపాల్‌రెడ్డి, ఆవుల నరేష్, గంటె సాంబరాజు, వినయ్, బొలెల్ల రాజేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, బొల్లం రాజు, బొల్లం సాంబరాజు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి రహదారి అధ్వానం

ధర్మసాగర్, న్యూస్‌టుడే: ధర్మసాగర్ మండలం నుంచి కొత్తకొండకు, భీమదేవరపల్లి, హుస్నాబాద్ ప్రాంతాలకు వేలేరు మండలంలోని ఎర్రబెల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు మాటుతండా వరకు రెండు కిలో మీటర్లు పూర్తి అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కంకరతేలి గుంతలపడటంతో ద్విచక్రవాహనం వెళ్లలేని పరిస్థితి. గతంలో ఎర్రబెల్లి గ్రామం భీమదేవరపల్లి మండలంలో ఉండేది. కొత్త మండలాల ఏర్పాటు సమయంలో వేలేరులోకి వచ్చింది. జిల్లా అధికారులు స్పందించి బీటీ రోడ్డు మంజూరు చేయాలని ధర్మసాగర్, వేలేరు మండలాల ప్రజలు కోరుతున్నారు.



స్టీల్ బ్యాంక్ సేవలు ఉచితం



రోజురోజుకు నగరంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పెరుగుతోంది. ఒకసారి వాడి పడేసిన వ్యర్థాలు పర్యావరణానికి ముప్పుగా మారుతున్నాయి. శుభకార్యాల్లో ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కోసం బాలసముద్రంలో పర్యావరణ ఐక్య కార్యాచరణ సంస్థ, అలైట్ వాకర్స్ సంఘం, విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంకును ఏర్పాటు చేశారు. ప్రస్తుతానికి వంద మందికి సరిపోయే స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, ఇతర సామగ్రి ఉందని విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెండ్లి ఉపేందర్‌రెడ్డి 'ఈనాడు'కు తెలిపారు. వీటిని శుభకార్యాలకు ఉచితంగా ఇస్తామని, వినియోగించుకొని తిరిగి ఇచ్చేయాలని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించడం కోసం ప్రజలు సహకరించాలని కోరారు. - ఈనాడు,హనుమకొండ

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) జులైవాడ 9059585150 బాలసముద్రం 81438 11118 పరకాల 9849211303

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పెద్దాపూర్‌లో పగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు. - **రాజ్‌కుమార్, గ్రామస్థుడు**

సమాధానం: సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తాం. - **రవి, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: ఆత్మకూరు ఎస్సీ కాలనీలో మురుగు కాలువల పక్కన పిచ్చిమొక్కలు పెరిగాయి. - **మహేష్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి శుభ్రం చేయిస్తాం. - **శ్వేత పంచాయతీ కార్యదర్శి**

ఆశాల సేవలు వెలకట్టలేనివి

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలను వెలకట్టలేమని, కొవిడ్ సమయంలో ఏఎన్ఎంలు, ఆశాలు అందించిన సేవలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం వరంగల్ ఐఎంఏ హాల్‌లో హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆశా వర్కర్లకు రిజిస్టర్లు పంపిణీ చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో 99 మంది ఆశాలు పనిచేస్తున్నారని, వారిపై పనిభారాన్ని ప్రభుత్వం గుర్తించిందని, ప్రజారోగ్యం కోసం పనిచేసే వారికి తాము ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.లలితాదేవి, కార్యక్రమ అధికారులు ఇస్మైకార్ అహ్మద్, నాగరాజు, డెమో అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో పరిస్థితులపై అధ్యయనం



ఎంజీఎం ఆసుపత్రిలోని డైట్‌లో ఆహార పదార్థాల తయారీ, నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తున్న డీఎంఈ కమిటీ సభ్యులు

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య సేవలు, వైద్యులు, సిబ్బంది, మందుల కొరత, పనితీరు ఇతర సమస్యలపై అధ్యయనం కోసం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) వేసిన కమిటీ సభ్యులు శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ కమిటీలో మహేశ్వర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, అడిషనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.నరేందర్, జనగామ ప్రభుత్వ వైద్యకళాశాల బయోకెమిస్ట్రి ప్రొఫెసర్ డాక్టర్ సీవీ.శారద, సిద్దిపేట ప్రభుత్వ వైద్యశాల ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ విమల థామస్ ఉన్నారు. ముందుగా హనుమకొండలోని టీబీ ఆసుపత్రి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రితోపాటు కేఎంసీలోని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని పరిశీలించారు. వీరి వెంట ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చిలుక మురళి, ఆర్ఎంవోలు డాక్టర్ కొడం మురళి, డాక్టర్ శశిధర్ ఉన్నారు. ఎంజీఎంలో రోగులు, వైద్యులకు పోషకాహారం తయారు చేసే(డైట్) వంటశాలను తనిఖీ చేసి పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. బయోవేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణ తీరును పరిశీలించారు. పడకలు, మందుల నిల్వ, కొరత, వార్డులు, ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది పనితీరుపై రోగుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆసుపత్రికి కావాల్సిన అవసరాల వివరాలను తెలుసుకున్నారు. డీఎంఈకి నివేదించి పరిష్కారానికి కృషిచేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

కేయూ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక

విద్యానగర్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం బ్యాడ్మింటన్ జట్టును ఎంపిక చేసినట్లు వర్సిటీ స్పోర్ట్స్ కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. వీరు చెన్నైలోని ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఈ నెల 26 నుంచి 29 వరకు జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల బ్యాడ్మింటన్ (పురుషుల) టోర్నీలో పాల్గొంటారని తెలిపారు. జట్టులో పి.సాయి, అరవింద్, మోహన్‌దాస్, వేణు, రుపాక్ రామన్, తులసీదాస్, సాయికృష్ణ ఉన్నారని చెప్పారు.

కేడీసీలో మెగా ఉద్యోగ మేళా

విద్యానగర్, న్యూస్‌టుడే: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో శనివారం తెలంగాణ నైపుణ్య శిక్షణ కేంద్రం (టీఎస్‌కేసీ), ఉద్యోగ నియామక విభాగం ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ, మెడ్‌ప్లస్, ముత్తూట్ ఫైనాన్స్, పేటీఎం, ట్రెడ్స్ ఐటీ తదితర 10కి పైగా కంపెనీలు పాల్గొంటాయని.. 1500 మందికి ఉద్యోగ అవకాశం ఉందని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ అర్హత కలిగిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగవ చేసుకోవాలని సూచించారు.

ఎస్సీ వర్గీకరణ అమలుకు పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నేత కుమార్‌మాదిగ

న్యూశాయంపేట, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు నిర్ణయం అమలుకు పోరాటం చేయాలని, మాదిగ జాతిని వంచనకు గురి చేస్తున్న రేవంత్‌రెడ్డిపై ధర్మయుద్ధానికి జాతి యావత్తు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ కోరారు. శనివారం హంటర్‌రోడ్డులోని డిక్సెన్షన్ హాల్లో జరిగే వరంగల్ ఉమ్మడి జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. శుక్రవారం న్యూశాయంపేటలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభలకు మంద కృష్ణమాదిగ హాజరవుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల సూరన్న, బొడ్డు దయాకర్, మంద రాజు, రవి, చేతాళ్ల శివ, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్మయుద్ధ మహాసభకు తరలిరండి

ధర్మసాగర్, న్యూస్‌టుడే: హనుమకొండలో శనివారం నిర్వహిస్తున్న ధర్మయుద్ధ మహాసభకు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ కోరారు. ధర్మసాగర్‌లో శుక్రవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు బొడ్డు శాంతి సాగర్, గంగారపు శ్రీనివాస్, జనుల దినేష్, పుట్ట ప్రశాంత్, పొలుమారి బాబు, సూరిబాబు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు



ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన తిమ్మాపూర్ ఎంజేపీ బాలికల గురుకుల విద్యార్థులకు ట్రోఫీ అందజేస్తున్న ఆర్సీవో రాజ్‌కుమార్

కమలాపూర్, న్యూస్‌టుడే: క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని మహాత్మ జ్యోతిబా పూలే (ఎంజేపీ) బీసీ గురుకుల ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త మోతె రాజ్‌కుమార్ అన్నారు. కమలాపూర్‌లోని బాలికల గురుకుల పాఠశాల మైదానంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న అండర్-17 ఆటల పోటీలు శుక్రవారం రాత్రి ముగిశాయి. ఓవరాల్ ఛాంపియన్‌గా తిమ్మాపూర్, రెండోస్థానంలో పెద్దాపూర్ గురుకులం విద్యార్థినులు నిలిచారు. వ్యక్తిగత క్రీడాంశాల్లో ఛాంపియన్ షిప్‌లో మొదటి బహుమతి పి.పల్లవి (పెద్దాపూర్ గురుకులం), ద్వితీయ బహుమతి సమన్విత తిమ్మాపూర్ బాలికల గురుకులం విద్యార్థినులు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు కమలాపూర్ సీఐ హరికృష్ణ, ఎస్సై వీరభద్రరావు, ఆర్సీవో రాజ్‌కుమార్, ప్రిన్సిపల్స్ సౌజన్య, టి.రవీందర్, వెంకటేశ్వర్లు, రేవతి బహుమతి ప్రదానం చేశారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

సుబేదారి, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం సుబేదారి ఆర్ట్స్ కళాశాలలో శనివారం నుంచి డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం అవుతాయని ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. పరీక్షలు నవంబర్ 13 వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటాయన్నారు.

కేయూలో హాస్టల్ గదుల కేటాయింపుపై రభస



మొదటి గేటు వద్ద రోడ్డుపై ధర్నా చేస్తున్న విద్యార్థినులు

విద్యానగర్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం పద్మాక్షి బాలిక హాస్టల్‌లో గదుల కేటాయింపు రభసగా మారింది. నాలుగు బ్లాక్‌లలో వివిధ కోర్సుల విద్యార్థినులు ఉన్నారు. నూతన విద్యా సంవత్సరంలో ప్రవేశాలు ప్రారంభం కావడంతో కొత్త విద్యార్థినులు, పాత వారికి గదులను కేటాయింపు చేస్తున్నారు. పలుమార్లు బ్లాక్‌లు మారుస్తున్నారని, వసతులు లేని గదులు కేటాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు విద్యార్థినులు ఆందోళనకు దిగారు. అడిగితే క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తామని సంచాలకులు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు. కేయూ మొదటి ద్వారం వద్ద రాత్రి ధర్నా చేపట్టారు. హాస్టల్‌లో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేయూ ఠాణా సీఐ రవికుమార్, ఎస్ఐ రవీందర్ ఘటన స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పి హాస్టల్ గదులకు పంపించారు.

వివక్షకు వ్యతిరేకంగా పోరాడండి



మాట్లాడుతున్న ఆచార్య కాత్యాయనీ విద్మహే

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: సమాజంలో అసమానతలు, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆచార్య కాత్యాయనీ విద్మహే పిలుపునిచ్చారు. శుక్రవారం సుబేదారి ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో పీడీఎస్‌యూ 50 ఏళ్ల పోరాట స్ఫూర్తిసభను రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఏకశిల పార్కు నుంచి ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కాత్యాయనీ విద్మహే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం పీడీఎస్‌యూ పోరాడుతోందన్నారు. కార్యక్రమంలో ఆచార్య కె.లక్ష్మీనారాయణ, ఆచార్య సీహెచ్ దినేష్, పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ, ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ, నాయకులు ప్రతాప్‌రెడ్డి, అప్పారావు, విజయఖన్నా, అర్జున్, మిశ్రిన్ సుల్తానా, రంజిత్, వంశి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి

సుబేదారి, న్యూస్‌టుడే: ప్రతి నాలుగో శనివారం జరిగే దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి శనివారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తామని జిల్లా సంక్షేమ అధికారి జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్ జి-1 నెంబర్ గదిలో ప్రజావాణి ఉంటుందన్నారు. దివ్యాంగులు తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన, ఆరోగ్యశిబిరం

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: హనుమకొండ ములుగురోడ్డు పెద్దమ్మగడ్డలోని కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం ప్లాన్ ఇంటర్నేషనల్ ఇండియా చాప్టర్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన, ఆరోగ్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ కీర్తి సతీష్‌కుమార్ ప్రజలకు ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. 15- 60 సంవత్సరాల వారికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సుధ, పూర్ణ, శ్వేత, నీరజ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎన్‌సీసీ అనుమతి

సంక్షిప్తంగా

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: హసన్‌పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎన్‌సీసీ బాలికల యూనిట్‌కు అనుమతి లభించినట్లు ప్రిన్సిపల్ బి.సునీత శుక్రవారం తెలిపారు. ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కళాశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధి చకిలం రాజేశ్వర్‌రావు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా సంపత్

కమలాపూర్, న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమలాపూర్ మండల అధ్యక్షుడిగా మౌటం సంపత్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కనకం కుమారస్వామి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభ్యున్నతి సాధించాలి

భీమదేవరపల్లి, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభ్యున్నతి సాధించాలని కిమ్స్ సెలూన్ అండ్ అకాడమీ డైరెక్టర్ నరేష్ అన్నారు. శుక్రవారం ములుకనూర్ ప్రజా గ్రంథాలయంలో బ్యూటీషన్‌పై మహిళలకు శిక్షణ ప్రారంభించారు. 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల 25 మంది మహిళలకు నెల రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజా గ్రంథాలయ కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచి కొమురయ్య, సమన్వయకర్త ఎదులాపురం తిరుపతి, శిక్షకురాలు రేణుక, అనూష పాల్గొన్నారు.

104.8FM Warangal
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈ స్టార్ మీ స్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180620, 9000180623

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి

కమలాపూర్, న్యూస్‌టుడే: అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని అదనపు డీఆర్‌డీవో శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన అంబాల, ఉప్పల్, ఉప్పులపల్లి, గుండేడు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ, స్వచ్ఛభారత్ మిషన్ పనులను పరిశీలించారు. ఉప్పులపల్లిలో రైతు కంది సంపత్ సాగుచేసిన డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించి, ఉపాధి హామీ లేదా ఉద్యాన శాఖ ద్వారా రైతుకు సాయం చేయాలని సూచించారు. ఉప్పల్ పంచాయతీలో డిమాండు రిజిస్టర్‌ను పరిశీలించి వ్యక్తిగత మరుగుదొడ్లు లేని గృహాలను గుర్తించి స్వచ్ఛభారత్ మిషన్‌లో మంజూరు చేయాలన్నారు. అనంతరం గుండేడులో ఉపాధి హామీ పథకంలో నిర్మించిన పశువుల షెడ్డును పరిశీలించారు. ఎంపీడీవో జి.బాబు, ఎంపీవో రవి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, స్వచ్ఛభారత్ మిషన్ కన్సల్టెంట్ సంపత్, ఏపీవో రమేశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రసాయన శాస్త్రంపై సదస్సు

ఎన్జీవోస్‌కాలనీ, న్యూస్‌టుడే: వడ్డేపల్లిలోని ప్రభుత్వ పింగిళి మహిళా డిగ్రీ, పీజీ (అటానమస్) కళాశాలలో శుక్రవారం రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ లోకల్ సెక్షన్ దక్కన్ వారి ఆధ్వర్యంలో రసాయన శాస్త్రంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ అకాడమి ఆఫ్ సైన్స్ వైస్ ప్రెసిడెంట్ ఆచార్య సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆచార్య రవీందర్ హాజరై మాట్లాడారు. నిత్య జీవితంలో రసాయనశాస్త్ర ప్రాధాన్యతను వివరించారు. అనంతరం వివిధ అంశాల్లో విద్యార్థినులకు పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ చంద్రమౌళి, కన్వీనర్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్వీఎస్‌లో గ్లోబల్ లీడర్ మీట్



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎర్రబెల్లి తిరుమల్‌రావు

భీమారం, న్యూస్‌టుడే: హసన్‌పర్తి మండలం భీమారంలోని ఎస్వీఎస్ విద్యా సంస్థలో నెక్స్ట్ స్టెప్ సంస్థ ఆధ్వర్యంలో గ్లోబల్ లీడర్ మీట్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎస్వీఎస్ విద్యా సంస్థల ఛైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు వివిధ దేశాలకు చెందిన విశ్వ విద్యాలయాల ప్రతినిధులతో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్లోబల్ లీడర్ మీట్ కార్యక్రమంతో విదేశాల్లోని ప్రముఖ విశ్వ విద్యాలయాల్లో చేరి చదువుకునే వీలుందన్నారు. నెక్స్ట్‌స్టెప్ సంస్థ ఎండీ నిషితరావు మాట్లాడుతూ.. కోసం విదేశీ విశ్వ విద్యాలయాల్లో ప్రవేశాల గురించి వివరించారు. సౌత్ ఇండియా వేల్ స్ప్రింగ్ రీజినల్ మేనేజర్ పాలకుర్తి శ్రీకాంత్, మార్కెటింగ్ మేనేజర్ అనూష గుప్తా, డిమాంట్ ఫోర్డ్ యూఎస్ఏ మార్కెటింగ్ మేనేజర్ శశిధర్‌రెడ్డి, అవిలా యూనివర్సిటీ సీనియర్ మేనేజర్ జ్యోత్స్న పాల్గొన్నారు

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

వరంగల్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలపై ఐదున్నరేళ్లపాటు పోరాటం చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి మరోసారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సోమశేఖర్ పిలుపినిచ్చారు. శుక్రవారం హనుమకొండలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్.రవీందర్‌రాజు, పెండె రాజు, డి.కిరణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకే పోలీసులు



పోలీసు జాగిలంతో కరచాలం చేస్తున్న విద్యార్థినులు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: పోలీసులు సమాజ శ్రేయస్సు కోసమే నిరంతరం పని చేస్తారని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కమిషనరేట్‌లో ఓపెన్ హౌజ్ నిర్వహించారు. వివిధ కళాశాలల విద్యార్థులకు పోలీసుల ఆయుధాల వివరాలను సీపీ వివరించారు. పోలీసు జాగిలాలతో విద్యార్థులు సరదాగా గడిపారు. డీసీపీలు షేక్ సలీమ, రవీందర్, అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర, దేవేందర్‌రెడ్డి, ఆర్ఐ స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీధర్, సతీష్, ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, సత్యనారాయణ రెడ్డి, సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వండి

బాలసముద్రం, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేసి, తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టెపాక రవి డిమాండ్ చేశారు. బాలసముద్రంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ కళాకారుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాకారులకు ఆరోగ్య బీమాతో పాటు నెలకు రూ.6వేలు పింఛన్ అందించాలన్నారు. కాళోజీ కళాక్షేత్రం ప్రారంభించి కళాకారులకు అవకాశం కల్పించాలన్నారు. అర్హులైన వారిని గుర్తించి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. రాజనర్సు, గట్టయ్య, రమ, భూషణం, శిరీష, మమత, స్వప్న తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం



సునిత (పాత చిత్రం)

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కూలీ పనులకు వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం చెందారు. సీఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. అగ్రంపహాడ్ గ్రామానికి చెందిన మంద సునిత (50) భర్త గతంలోనే మృతి చెందారు. ఆమె కూలీ పనులు చేసుకుంటూ ఇద్దరు కుమార్తెలను పోషించుకుంటున్నారు. గురువారం కూలీ పనులకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఇదే గ్రామానికి చెందిన పరికి కిషన్ ద్విచక్రవాహనంపై వస్తుండగా అగ్రంపహాడ్ శివారులోని సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణం వద్ద కుక్కలు అడ్డురావడంతో అదుపుతప్పి పడిపోయారు. సునితకు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శుక్రవారం మృతురాలి తల్లి మాదాసి మల్లికాంబ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కారు ఢీకొని ఒకరు..

లింగాలఘనపురం, న్యూస్‌టుడే: లింగాలఘనపురం మండలం నెల్లుట్ల శివారులోని వడ్డెరకాలనీ సమీపంలో శుక్రవారం ఆగి ఉన్న కారును వెనుక నుంచి మరో కారు ఢీకొట్టిన ప్రమాదంలో పెంచల ఆగయ్య(80) మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. పరకాల మండలం పెద్ద కోడెపాకకు చెందిన పెంచల ఆగయ్య, సరోజన దంపతులు శుక్రవారం కారులో హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. రోడ్డుపై ఆగి ఉన్న మరో కారును వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ఘటనలో ఆగయ్య అక్కడికక్కడే మృతి చెందగా సరోజనకు, కారు డ్రైవర్ వినోద్, మరొకరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను జనగామ జిల్లా ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఫిర్యాదు అందలేదని ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపారు.

గ్రానైట్ క్వారీలో కిందపడి..



సుబోద్ యాదవ్ (పాతచిత్రం)

ఐనవోలు, న్యూస్‌టుడే: గ్రానైట్ క్వారీలో ప్రొక్లెయిన్ ఆపరేటర్ ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన శుక్రవారం ఐనవోలులో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనమాలకనపర్తిలోని శ్రీవీరాంజనేయ గ్రానైట్ క్వారీలో బిహార్ రాష్ట్రం ఈస్టు చంపారణ్ జిల్లాకు చెందిన సుబోద్ యాదవ్ (36) ఎనిమిదేళ్లుగా ప్రొక్లెయిన్, గ్రానైట్ కోత యంత్రం ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం క్వారీలోని పెద్ద బండను యంత్రంతో కోస్తున్న సమయంలో 20 అడుగుల ఎత్తు నుంచి జారిపడ్డాడు. తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి అన్న రాజేందర్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య



సంధ్య (పాతచిత్రం)

ధర్మసాగర్, న్యూస్‌టుడే: భర్త వేధింపుల కారణంగా భార్య ఆత్మహత్యా యత్నం చేసి, చికిత్స పొందుతూ మృతి చెందారు. ఏఎస్సై పోశయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మసాగర్ మండలం శాయిపేటకు చెందిన సంధ్య (25)ను మల్లకపల్లికి చెందిన శోభనబోయిన విజయ్‌కుమార్‌కు ఇచ్చి 2017లో వివాహం చేశారు. వీరికి ఆరేళ్ల కుమారుడు, నాలుగేళ్ల కుమార్తె ఉన్నారు. కొద్ది రోజులుగా భార్యపై అనుమానంతో విజయ్‌కుమార్ వేధించసాగాడు. వేధింపులు భరించలేక ఈ నెల 24న ఉదయం సంధ్య పురుగుల మందు తాగడంతో గమనించిన భర్త, మామ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి తండ్రి పెండ్యాల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

రైలుకింద పడి మహిళ..

కాజీపేట, న్యూస్‌టుడే: కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలోని అయోధ్యపురం రైల్వే గేటు వద్ద శుక్రవారం సాయంత్రం పత్తి లావణ్య(38) రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు. అయోధ్యపురం గ్రామానికి చెందిన లావణ్య పలు ఇళ్లలో పనిచేస్తూ జీవిస్తుంది. ఆత్మహత్యకు ఇంకా కారణాలు తెలియరాలేదని తెలిపారు. ఆమెకు భర్త, కుమార్తె ఉన్నారు.

నేటి నుంచి గుంటూరుకు డీలక్స్ బస్సులు

పరకాల, న్యూస్‌టుడే: పరకాల డిపో నుంచి గుంటూరుకు రెండు డీలక్స్ బస్సులను శనివారం నుంచి నడిపించనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. ప్రతి రోజు రెండు సర్వీసులు కాళేశ్వరంలో ఉదయం 8 గంటలకు, సాయంత్రం 6.45 గంటలకు బయలుదేరుతాయని పేర్కొన్నారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిబంధనల మేరకే తవ్వకాలు

దామెర, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని గుట్టల్లో నిబంధనల మేరకు జాతీయ రహదారి కోసం మొరం తవ్వకాలు చేపడుతున్నట్లు తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి తెలిపారు. శుక్రవారం మైనింగ్ అధికారులతో కలిసి ఆమె తవ్వకాల ప్రదేశాన్ని పరిశీలించారు. గుంతలను పూడ్చాలని సంబంధిత సంస్థ నిర్వాహకులకు సూచించారు. మైనింగ్ ఆర్ఐ చంద్రకళ, రెవెన్యూ ఆర్ఐ సంపత్ పాల్గొన్నారు.

బోధన రుసుం విడుదల చేయాలని ధర్నా



పరకాల, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న బోధన రుసుం, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు ప్రశాంత్, హేమంత్, ఇస్మాయిల్, ఈశ్వర్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దర్గా వేడుకలు

శాయంపేట: మండలంలోని గోవిందాపూర్ శివారులోని వాహెద్‌నగర్ దర్గా వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు, అన్నదానం నిర్వహించారు. నాయకులు బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

శాయంపేట, న్యూస్‌టుడే: మండలంలోని కేజీబీవీలో శుక్రవారం సఖీ వన్ స్టాప్ కేంద్రం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. గృహ హింస, లైంగిక వేధింపులు, అత్యాచారాల నుంచి రక్షణ కల్పించేందుకు అండగా ఉంటామని తెలిపారు. సమస్యలుంటే 181 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కార్యకర్త వినీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరకాల నియోజకవర్గం

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

దామెర, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో శారద అన్నారు. శుక్రవారం ఊరుగొండ, కోగిల్వాయి గ్రామాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల కోసం గ్రామసభలు నిర్వహించారు. చెరువుల పూడికతీత, పిచ్చి మొక్కల తొలగింపుతో పాటు ఇతర పనులున్నాయని తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008001791
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008014568

(c) eenadu